**కథ**

# తస్మాత్! జాగ్రత్త!

◆ అగస్త్యప్రగడ హేమంత ◆

**సారీరీ... దపమగరిస! రిమపద మప దప మగరిస! సరిమా గరి సరిగరిస వీణపై పిల్హారి గీతం మృదుమధురంగా వినిపిస్తుంటే .. పాట వినిపిస్తున్న దిశగా చూశాడు చైతన్య.**

పక్కింటి డాబామీద వీణ ముందు కూర్చొని స్వరాల్ని ప్రాక్టీస్ చేస్తున్న 'మెరుపుతీగ'ని చూడగానే అతని కళ్ళు 'జిగేల్'మన్నాయి.

రోజూ సాయంత్రం పూట... అస్తమయపుటం దాల్ని... గూటికి చేరే పక్షుల్ని... చల్లగా వీచే పిల్లగాలి నీ చూస్తూ... ఆస్వాదిస్తూ... ఓ గంట సేపు మేడ మీద తిరగడం చైతన్య అలవాటు.

కానీ... ఇన్నాళ్ళూ ఆ మెరుపు తీగ కానీ ఆమె తాలూకు వీణానాదం కానీ అతనికి వినిపించలేదు, కనిపించలేదు. ఆరోజు హఠాత్తుగా కనిపించేసరికి, ఆనందంలో, ఒక్కక్షణం గుండె ఆగినంత పనయింది అతనికి.

"ఎవరీ విద్యుల్లత?... పక్కింటి వాళ్ళమ్మాయా?... అయితే ఇన్నాళ్ళూ తనకి ఎందుకు కనిపించలేదు?... ఆమె కనిపించలేదా?... లేక తనే ఆమెని చూడలేదా?..." అని చాలా సేపు ఆలోచించాడు తనలో తనే తర్కించుకున్నాడు. ఎంతగా ఆలోచించినా అతని ప్రశ్నలకి సమాధానం దొరకలేదు.

అలాగే ఆలోచిస్తూ... మేడమీద పచార్లు చేస్తూ ... ఆ బిజిలీ వీణ పాట వింటూ ... నిమిషానికోసారి ఓరకంట ఆమె అందాల్ని చూస్తూ గడిపేశాడు చైతన్య.

గంట గడిచింది.

ప్రాక్టీస్ అయిపోయిందన్నట్టుగా ఆమె వీణ తీసుకుని కిందికి దిగిపోయింది. అతనూ ఉసూరుమంటూ, మెట్లుదిగి ఇంట్లోకి దారితీశాడు.

అది మొదలు...

ప్రతిరోజూ చైతన్య ఆమెని గమనిస్తూనే ఉన్నాడు. ఓ రోజు ఆమె కూడా అతన్ని గమనించింది. ఆమె ఇటు చూడగానే చైతన్య చిరునవ్వు నవ్వాడు. ఆమె కూడా చిన్న చిర్నవ్వుతో అతనికి బదులిచ్చింది.

అతనికి చాలా ధైర్యం వచ్చింది. ఆమె దగ్గర చొరవ పెరిగినట్టుగా అనిపించింది. పిట్టగోడకి దగ్గరగా జరిగాడు. ఆమె కూడా అటువైపు నుంచి ఇటు అడుగులు వేసింది. ఇద్దరి మధ్యా ఇంచుమించు రెండు గజాల దూరం ....

"మీరు వీణ చాలా బాగా వాయిస్తున్నారు" ప్రశంసతో నాందీ ప్రస్తావన చేశాడు చైతన్య.

ఆ ప్రశంసకి ఆమె కళ్ళు మెరిశాయి.

"థాంక్యూ"అంది చిన్నగా.

"ఎప్పట్నుంచీ నేర్చుకుంటున్నారు?"

"రెండు నెలలనుంచీ"

●●●

**ఆమె కూడా చిన్న చిర్నవ్వుతో బదులిచ్చింది.**

●●●

"అబ్బో... రెండు నెలలకే మీరు చాలా దూరం వచ్చేశారు" అభినందిస్తున్నట్టుగా అన్నాడు. అలా అన్నాడన్న మాటేగానీ, నిజానికి అసలతనికి వీణ గురించి ఏమీ తెలీదు.

బదులుగా ఆమె మళ్ళీ నవ్వింది.

"మీ పేరు తెలుసుకోవచ్చా?"

"స్వప్న" చెప్పిందామె.

"నా పేరు చైతన్య" చెప్పాడతను.

"ఆహా!" అందామె.

ఇంకా సంభాషణ పొడిగించాలనుకున్నాడు. అతనికా అవకాశం ఇవ్వకుండా ఆమె వెళ్ళి వీణ ముందు కూర్చుంది. అరగంట ప్రాక్టీస్ అనంతరం అతనివైపు చూసి చిరునవ్వు నవ్వింది. వీణ తీసుకుని వెళ్ళిపోయింది.

స్వప్నంటే చైతన్యలో రోజు రోజుకీ ఆరాధన పెరగసాగింది. అందానికి అందం... ఆ అందంలో ఆకర్షణ... ఆకర్షణకి తోడు సరస్వతీ దేవిలా ఆమె చేతిలో వీణ... ఓహ్... పెళ్ళంటూ చేసుకుంటే అలాంటి అమ్మాయినే చేసుకోవాలి... అనుకున్నాడు చైతన్య.

అప్పటికే ఆమె వచ్చి నెలరోజులయింది. ఈ నెలరోజుల్లోనూ ఎంత ప్రయత్నించినా ఆమె పేరు మినహా మరే వివరాలు తెలుసుకోలేక పోయాడు చైతన్య.

స్నేహానికి చిన్న చిర్నవ్వు, ప్రేమించడానికి గుప్పెడు గుండె చాలు. ఆస్తులూ, అంతస్తులూ ఇంకెందుకు? అనేది చైతన్య అభిప్రాయం. అందుకే

**చైతన్య చిరునవ్వు నవ్వాడు.**



ఆమె మిగిలిన వివరాలు ఎలా ఉన్నా... తన మనసుని మా|్రతం ఆమె ముందు పెట్టాలని నిర్ణయించుకున్నాడు.

ఆ |్రయత్నంలోనే...

మొదటి రోజు... ఆమెతో ఆ మాటా ఈ మాటా మాట్లాడగలిగాడు కానీ మాటల మధ్యలో తన మనసులోని మాట మా|్రతం బయట పెట్టలేక పోయాడు. అలా చేసినందుకు అతను చాలా బాధ పడ్డాడు... పోనీ రేపు చెబుదాం అని ఆ రోజుకి సరి పెట్టుకున్నాడు.

రెండో రోజు...

తన మనసుని పేపర్ మీద పరిచాడు. సంభాషణా సందర్భంలో ఇద్దామనుకున్నాడు. కానీ ఇవ్వలేక పోయాడు. ఈసారి కూడా తన పిరికి తనానికి తనే సిగ్గుపడ్డాడు. 'పోనీ ఈ |్రయత్నం మళ్ళీ రేపు చేద్దాం !' అనుకున్నాడు.

అదే టైమ్‌కి అతను మేడ మీదికి చేరుకున్నాడు ఆమె అక్కడ కనిపించలేదు. అరగంట... గంట.. రెండు గంటలు... అతని నిరీక్షణ కాస్తా నిరాశే అయింది.

ఆ మర్నాడు కూడా అదే తంతు.

ఆమె మళ్ళీ కనిపించలేదు. ఆమె వెళ్ళిపోయిందని అతనికి అర్థమైంది.

స్వప్న పక్కింటి వాళ్ళ అతిథి... తనలాంటి పక్కింటి కు|్రాడి మదిలోకి కూడా అతిథిలాగానే వచ్చింది. మెరుపులా మెరిసి, తన ఎదలో అలజడి సృష్టించి మనసు మీద ఉరుములు కురిపిస్తూ మాయమైంది.

"ఆరోజే విషయం స్వప్నకి చెప్పి ఉంటే ఈ రోజు తన మధుర స్వప్నం ఇలా మాయమయ్యేది కాదు. అందమైన కలలన్నీ ఇలా కరిగిపోయేవి కాదు.. కానీ తను చెప్పలేక పోయాడు" అనుకుంటూ నిర్లిప్తంగా నిట్టూర్చాడు.

ఏమనుకుంటే ఏం లాభం? కల కరిగి పోయింది.

'|్రేమ'కి పిరికితనం పనికిరాదు. |్రేమని పార్ట్‌నర్ ముందు |్రకటించే పనిని రేపటికి వాయిదా వెయ్యరాదు. మీరు మీ |్రేమని చెపితే తప్ప ఆడపిల్ల తన మనసుని బయట పెట్టదు. అంచేత...

|్రేమికులారా! తస్మాత్ జా|్రగత్త!